విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విలేకరులుగా పనిచేయడానికి ఆహ్వానిస్తున్నాము. సామాజిక దృక్పదం, అవినీతి, అక్రమాలపై అక్షర గళాన్ని వినిపించే దమ్మున్న విలేకరులు 'అక్షర వెలుగు' తెలుగు దిన పత్రికలో పని చేయడానికి ఈ క్రింది మేయిల్ అడ్రస్‌కు వివరాలను పంపండి

Mail: aksharavelugudaily@gmail.com

8985893382

www.aksharavelugu.com

# అక్షర వెలుగు

జనం కోసం - మన అక్షరం

తెలుగు దిన పత్రిక

గురు వారం

19. 05. 2022

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

సంపుటి - 01, సంచిక-82

పేజీలు - 4 వెల రూ. 5

ఎడిటర్ : గోసుకొండ పృద్విరాజు

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak


## తడిసిన ధాన్యం కొంటామని రైతులకు
# కెసిఆర్ భరోసా!



- పల్లె,పట్టణ ప్రగతి జూన్ 3కు వాయిదా
- జూన్ 3నుంచి 15రోజులపాటు కార్యక్రమం
- తెలంగాణ అవతరణను పురస్కరించుకుని క్రీడలకు ప్రోత్సాహం
- జూన్ 2న ఎంపిక చేసిన కొన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాల ప్రారంభం
- ప్రగతి భవన్ సమీక్షలో సిఎం కెసిఆర్ కీలక నిర్ణయాలు

**హైదరాబాద్, మే 18 (అక్షర వెలుగు):** పల్లె పట్టణప్రగతిని ఎండల కారణంగా ప్రభుత్వం వాయిదా వేసింది. దీనిని తిరిగి జూన్ 3 నుంచి 15 రోజుల పాటు ఈ కార్యక్రమాలను నిర్వహించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఓ వైపు భానుడి భగభగ, మరోవైపు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ఈ నెల 20 నుంచి ప్రారంభించాలనుకున్న పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలను వాయిదా వేయాలని మంత్రులు, అధికారులు సీఎం కేసీఆర్‌ను కోరారు. వారి విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేసీఆర్.. జూన్ 3 నుంచి ప్రారంభించాలని సూచించారు. పల్లె,పట్టణ ప్రగతిపై మంత్రులు, అధికారులతో ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ సమీక్ష నిర్వహించి, దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి

## గుజరాత్ కాంగ్రెస్ పార్టీకి
# బిగ్ షాక్

- పార్టీని వీడిన పాటీదార్ ఉద్యమనేత హార్ధిక్ పటేల్
- ట్విట్టర్ ద్వారా అధినేత్రి సోనియాకు రాజీనామా



**గాంధీనగర్, మే 18 (అక్షర వెలుగు):** గుజరాత్ అసెంబ్లీకి మరి కొద్ది నెలల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గుజరాత్ కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. పాటీదార్ ఉద్యమ నేత, గుజరాత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హార్థిక్ పటేల్ పార్టీకి రాజీనామా చేశారు. 2019లో లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన హార్దిక్.. కొద్ది రోజులుగా పార్టీ విధానాల పట్ల అసంతృప్తిగా ఉన్నట్లు వార్తలు వస్తూనే ఉన్నాయి. అయితే ఈ వ్యాఖ్యలను సున్నితంగా తిరస్కరిస్తూ వచ్చిన హార్దిక్.. ఎట్టకేలకు బుధవారం పార్టీ నుంచి పక్కకు తానే స్వయంగా ప్రకటించారు. తన రాజీనామా లేఖను కాంగ్రెస్ అధినేత సోనియా కి పంపారు. ఆ లేఖను ట్విట్టర్ లో షేర్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న పదవితో పాటు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను. నా సహచరులు గుజరాత్ ప్రజలు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తారని అనుకుంటున్నాను. గుజరాత్ కోసం భవిష్యత్‌లో మరింత ఉత్తమంగా పని చేయడానికి ఈ అడుగు ఉపయోగ పడుతుందని ఆశిస్తున్నానని రాజీనామా లేఖను షేర్ చేస్తూ ట్వీట్ చేశారు. కొద్ది రోజులుగా కాంగ్రెస్

# సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం

- రాజీవ్ హత్యకేసు నిందితుడి విడుదలకు ఆదేశం
- జీవితఖైదు రద్దు చేయాలంటూ పెరరివలన్ పిటిషన్
- 31 ఏళ్లుగా శిక్ష అనుభవిస్తున్న పెరరివలన్



**న్యూఢిల్లీ, మే 18 (అక్షర వెలుగు):** మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ హత్య కేసులో దోషి అయిన ఏజీ పెరరివలన్ విడుదలకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జీవిత ఖైదును రద్దు చేయాలంటూ దోషి పెరరివలన్ వేసిన పిటిషన్‌పై న్యాయమూర్తులు ఎల్ నాగేశ్వరరావు, జస్టిస్ బిఆర్ గవాయ్, ఎఎస్ బోపన్నలతో కూడిన ధర్మాసనం విచారణ చేసి, రాజ్యాంగంలోని 142వ అధికరణం ప్రకారం విడుదలకు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు బుధవారం పేర్కొన్నది. పేరారివాలన్ క్షమాభిక్ష పిటిషన్‌ను రాష్ట్రపతికి పంపాలని గవర్నర్ తీసుకున్న

# శ్రీలంక పరిస్థితులే తెలంగాణలోనూ ఉన్నాయి



- ఇక్కడా కెసిఆర్‌ను తరిమికొట్టే రోజు వస్తుంది
- ఏడేళ్లలో 5లక్షల కోట్లు అప్పులు చేసారు
- రాజపక్స కుటుంబం లాగే కెసిఆర్ కుటుంబ దోపిడీ
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వరంగల్ డిక్లరేషన్ అమలు
- మీట్ ద ప్రెస్‌లో పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, మే 18 (అక్షర వెలుగు):** తెలంగాణను అప్పులకుప్పగా మార్చి మరో శ్రీలంకను చేసేలా కెసిఆర్ కృషి చేస్తున్నాడని కేసీఆర్ ప్రభుత్వంపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కేసీఆర్ దివాల తీయించారని ఆరోపించారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో రూ.69 వేల కోట్లు అప్పు చేస్తే...కేసీఆర్ 7 ఏళ్ల పాలనలో రూ.5లక్షల కోట్లు అప్పు చేశారని గుర్తు చేశారు. శ్రీలంక పరిస్థితి తెలంగాణలోనూ వస్తుందన్నారు. శ్రీలంక అధ్యక్షుడిపై దాడి ఘటనలు తెలంగాణలో కూడా వస్తాయన్నారు. 60ఏళ్ల కాంగ్రెస్ పార్టీ తెచ్చిన రైతు విప్లవాలను కేసీఆర్ ధ్వంసం చేశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో చెరుకు, కందులు, పత్తి, మాయమైందని, వరికి మాత్రమే రైతులు పరిమితం అయ్యారని

# సాగర్ ఉప్పు ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం

- గోడ కూలి 12 మంది కూలీల దుర్మరణం
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని మోడీ



**అహ్మదాబాద్, మే 18 (అక్షర వెలుగు):** గుజరాత్‌లోని మోర్బి జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. హల్వాడ్‌లోని సాగర్ ఉప్పు ఫ్యాక్టరీ గోడ కూలి.. 12 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. పలువురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం

## పద్మశ్రీ తిమ్మక్కను సన్మానించిన సిఎం కెసిఆర్

జూలూరి పుస్తక ఆవిష్కరణ



**హైదరాబాద్, మే 18 (అక్షర వెలుగు):** వృక్షమాత, ప్రకృతి పరిరక్షకులు, ప్రముఖ పర్యావరణవేత్త, పద్మశ్రీ తిమ్మక్కను ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. కర్ణాటకకు చెందిన సాలుమరద తిమ్మక్క(110) బుధవారం ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పల్లె, పట్టణ ప్రగతి సమీక్షా సమావేశానికి తిమ్మక్కను కేసీఆర్ స్వయంగా తీసుకెళ్లారు. ఈ సమావేశానికి హాజరైన మంత్రులు, అధికారులకు తిమ్మక్కను కేసీఆర్ పరిచయం చేశారు.ఇదే సందర్భంలో తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరు గౌరీశంకర్ సంపాదకత్వంలో పలువురు రచయితలు రాసిన వ్యాసాలతో రూపొందించిన 'ఆకుపచ్చని వీలునామా' అనే పుస్తకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తొలి కాపీని పద్మశ్రీ తిమ్మక్కకు కేసీఆర్ అందజేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. మొక్క నాటడమనేది ఒక కార్యక్రమం కాదని, అది మనల్ని, మన భవిష్యత్తు తరాలను బతికించే మార్గమని అన్నారు. ఆ భాధ్యత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన పద్మశ్రీ తిమ్మక్కను మించిన దేశభక్తులు ఎవరూ లేరని కొనియాడారు. ఆమె ఆయురారోగ్యాలతో ఉండాలని


# తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కార్ రావాల్సిందే

- అడ్డంకులు అధిగమించి బిజెపి సభ విజయవంతం
- కేంద్రం సహకరిస్తున్నా కూడా విమర్శలు చేస్తున్న కెసిఆర్
- వేములవాడ బూత్ కమిటీ సమావేశంలో బండి



**వేములవాడ, మే 18 (అక్షర వెలుగు):** సీఎం కేసీఆర్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా హైదరాబాద్‌లో బిజెపి సభ విజయవంతమైందని భాజపా రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ లో భాజపా బూత్ కమిటీ సమావేశానికి హాజరైన నేపథ్యంలో బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే ప్రజా సంగ్రామయాత్ర రెండో విడత విజయవంతమైందన్న ఆయన... త్వరలోనే మూడో ప్రజా సంగ్రామ యాత్ర ఉంటుందని స్పష్టం చేశారు. ఇకపోతే పోలింగ్ బూత్ స్థాయిలో వేములవాడ మండలంలో 20

# రోడ్డు ప్రమాదంలో వనజీవి రామయ్యకు ప్రమాదం



- ఖమ్మం ఆస్పత్రికి తరలించి చికిత్స
- రామయ్య ఆరోగ్యంపై మంత్రులు ఆరా
- మెరుగైన చికిత్స అందించాలని ఆదేశాలు

**ఖమ్మం, మే 18 (అక్షర వెలుగు):** ఉదయం మొక్కలకు నీళ్లు పోసేందుకు బైక్‌పై వెళ్తుండగా పద్మశ్రీ వనజీవి రామయ్య రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఖమ్మం గ్రామీణ మండలం రెడ్డిగూడెంలోని తన ఇంటి నుంచి.. ఉదయంపూట మొక్కలకు నీళ్లు

# సిసిఐ అమ్ముతుంటే బిజెపి ఏం చేస్తోంది

- ఆ డబ్బుతో తెలంగాణ అభివృద్ధికి వినియోగిస్తారా
- కాళేశ్వరానికి సాయాం చేస్తారా లేక కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ పెడతారా
- బిజెపికి ప్రశ్నలు సంధించిన టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, మే 18 (అక్షర వెలుగు):** ఆదిలాబాద్‌లోని సిమెంట్ ఫ్యాక్టరీని అమ్మేందుకు సిద్ధమైన కేంద్ర ప్రభుత్వంపై బిజెపి నేతలు ఎందుకు నోరు మెదపడం లేదని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ నేతలకు కవిత పలు ప్రశ్నలు సంధించారు. దమ్ముంటే ఈ ప్రశ్నలకు జవాబు ఇవ్వాలని ఆమె సవాల్ చేశారు. ఛత్తీస్‌గడ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఆదిలాబాద్‌లో ఉన్న సిమెంట్ ఫ్యాక్టరీని అమ్మేందుకు కేంద్ర ప్రభుత్వం టెండర్లు పిలుస్తోంది. తెలంగాణలో సింగరేణి బొగ్గు గనులు, సిమెంట్ ఫ్యాక్టరీలు అమ్మగా వచ్చే డబ్బును తెలంగాణ రాష్ట్రం కోసం వినియోగిస్తారా? ఇది అడిగే దమ్ము రాష్ట్ర బీజేపీ నాయకులకు ఉందా? అని

## హర్యానాలో స్వల్పంగా కంపించిన భూమి

**న్యూఢిల్లీ, మే 18 (అక్షర వెలుగు):** హర్యానాలోని ఝజ్జర్‌లో బుధవారం ఉదయం 6.08 గంటల సమయంలో భూమి స్వల్పంగా కంపించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 2.6 గా నమోదయిందని సెంటర్ ఫర్ సీస్మోలజీ తెలిపింది. సెంటర్ ఫర్ సీస్మోలజీ అధికారుల సమాచారం మేరకు ... భూకంప కేంద్రం ఝజ్జర్‌కు 45 కిలోమీటర్ల దూరంలో ఉంది. భూఅంతర్భాగంలో 15 కిలోమీటర్ల లోతులో భూమి కదలికలు సంభవించాయి. భూకంపం వల్ల జరిగిన ఆస్తి, ప్రాణనష్టానికి సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి సమాచారం అందలేదని చెప్పారు. ఈ నెల 15 న మేఘాలయలో 3.9 తీవ్రతతో భూమి కంపించిందని ఎన్‌సిఎస్ వెల్లడించింది. 24 గంటల వ్యవధిలోపే అసోంలో కూడా భూకంపం వచ్చిందని తెలిపింది. సోమవారం మధ్యాహ్నం 3.22 గంటలకు భూమిలో కదలికలు సంభవించాయని ఎన్‌సిఎస్ పేర్కొంది.

## చీకోటి గార్డెన్స్ వద్ద పోలీసుల మొహరింపు

కెఎ పాల్ రాకుండా అడ్డుకునేందుకు యత్నాలు

**హైదరాబాద్, మే 18 (అక్షర వెలుగు):** బేగంపేటలోని చికోటీ గార్డెన్ దగ్గర పోలీసులు భారీగా మెహరించారు. పర్మిషన్ లేకుండా చికోటి గార్డెన్ లోని జీవన్ జ్యోతి నిలయానికి ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ వస్తున్న సందర్భంగా పోలీసులు భారీగా మోహరించారు. సమావేశానికి పర్మిషన్ లేనందున కేఏ పాల్ వస్తే అరెస్టు చేసామన్న ఆలోచనలో బేగంపేట్ పోలీసులు ఉన్నట్లు సమాచారం. జీవన్ జ్యోతి నిలయంలో మీటింగ్ కోసం హాల్ బుక్ చేసుకున్న జీవన్ జ్యోతి నిలయం వాళు ఉద్రిక్తత పరిస్థితుల దృష్ట్యా హోల్ బుకింగ్ క్యాన్సల్ చేసుకున్నట్లు సమాచారం. సీఎం కేసీఆర్, కేటీఆర్, పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. పాస్టర్స్, లీడర్స్ మీటింగ్ తప్పకుండా వస్తానన్నారు. పాస్టర్స్ మీటింగ్ కు పర్మిషన్ అవసరం లేదని పోలీసులు చెబుతున్నా టీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డకుంటుందన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన సమావేశాన్ని విజయవంతం చేసి తీరుతామన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పోలీసులను, కిరాయి గుండాలను,టీఆర్ఎస్ కార్యకర్తలు ఉపయోగించుకుని మీటింగ్ ను అడ్డుకోవాలని చూస్తుందన్నారు. తనపై సిరిసిల్లలో దాడి చేసిన వ్యక్తిని ఇప్పటి వరకు అరెస్టు ఎందుకు అరెస్ట్ చేయలేదన్నారు. ఎస్పిని, డిఎస్పిని,సిఐని సస్పెండ్ చేయలేదన్నారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఈ పరిస్థితి లేదని..కేవలం తెలంగాణలో మాత్రమే ఈ పరిస్థితి ఉందన్నారు.

## సంపాదకీయం

### ఆర్థిక సంక్షోభాన్ని గట్టెక్కించే విధానం ఏదీ !

ఆర్థికంగా దివాళా తీసిన శ్రీలంకను చూసి మనదేశంతో పాటు, రాష్ట్రాలు గుణపాఠం నేర్చుకోవడం లేదు. జిఎస్టీతో కొరడా దెబ్బలు కొడుతున్న కేంద్రానికి జనం బాధలు పట్టడం లేదు. భారత దేశంలో పేద,మధ్య తరగతి ప్రజలే అధికమన్న సంగతిని గుర్తించడం లేదు. కరోనా అనంతరం ప్రజల బాధలు వర్ణనాతీతంగా ఉన్నా కేంద్రం పట్టించుకోవడం లేదు. మోడీ చాయ్ అమ్మిందన్న వాదనే తప్ప ఆయనకు సామాన్యుల కష్టాలు పట్టడం లేదు. దేశంలో నూనె లీటర్ ధర 200 రూపాయలు దాటినా కేంద్రంలో చలనం రావడం లేదు. పెట్రో ధరలతో దాడి చేస్తూ మోడీ సుద్దులు పలుకుతున్నారు. ఆదిలాబాద్ సిసిఐ పునరుద్దరించండని తెలంగాణ ప్రభుత్వం కోరుతున్నా..ఉన్న సంస్థలను అమ్మకానికి పెట్టిన వారికి పునరుద్దరణ రుచించదని తేలిపోయింది. పెట్రో ధరలతో అన్ని రకాల ధరలు పెరిగి సామాన్యులు బతకడం భారంగా మారింది. ప్రజలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నా.. కేంద్రం తీరులో చలనం రావడం లేదు. ఇటీవల హైదరాబాద్ పర్యటనలో టిఆర్ఎస్‌పై దుమ్మెత్తి పోసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రజల గురించి ఒక్క మాటా మాట్లాడలేదు. దేశం ఎదుర్కొంటున్న ఒక్క సమస్యా ప్రస్తావించలేదు. నిజానికి ప్రజలు ఇలాంటి పాలకులను కోరుకోవడం లేదు. బిజెపి అధికారంలోకి వస్తే మార్పు వస్తుందనుకుంటే పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డ చందంగా మోడీ, అమిత్ షాల ద్వయం పాలన సాగుతోంది. బిజెపిలో పెద్దరికం లేకుండా చేసి నిరంకుశ పాలనతో భారత్‌ను అధోగతి పాల్జేస్తున్న తీరు క్షంతవ్యం కాదు. ఇకపోతే ఏ పన్ను విధించినా అది నేరుగా ప్రజలపైనే పడుతుం దని, దానివల్ల ప్రజలు ఎంతగా ఇబ్బంది పడుతున్నారో అని గుర్తించకుండా కేవలం జిఎస్టీ పరమౌషధం అన్న విధంగా ప్రచారం చేస్తూ వచ్చి ప్రజల నడ్డి విరిచారు. భారతదేశంలాంటి దేశంలో 18శాతం అవసరమా అన్న ఆలోచన చేయడం లేదు.కేవలం 5శాతం సరిపోతుందని, అప్పుడు ఎక్కువ మంది జిఎస్టీ పరిధిలోకి వచ్చే అవకాశాలు పెరుగుతాయని, ఆర్థిక నిపుణులు మొత్తుకుంటున్నా పట్టించుకోని మోడీ సర్కార్, జిఎస్టీ గురించి చంకలు గుద్దుకుంటే సరిపోదు. అతిపెద్ద ఆర్థిక సంస్కరణ అంటున్న ప్రధాని మోడీ దివంగత ప్రధాని పివి నరసింహారావు ఆర్థిక సంస్కరణలతో పోల్చుకోవాలి. ఆయన చేపట్టిన సంస్కరణలు ప్రజలకు ఎలా చేరగలిగాయో ఆలోచన చేయాలి. 18శాతం జిఎస్టీ కూడా అధికమని ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది. ఇబ్బడి ముబ్బడిగా పన్నులు వసూలు చేసి ఓటుబ్యాంకు కోసం పథకాలు ప్రకటించి వాటికి ఖర్చు చేయడం మంచిది కాదు. పథకాలను పునరాలోచన చేయాలి. ఉపాధి హామీ వల్ల వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. వాటి కారణంగా గ్రామాల్లో ఆర్థిరక వ్యవస్థ చితికి పోయింది. పనిచేయకున్నా కూలి వస్తోందన్న ధీమాతో ఇతరత్రా కూలీలకు వెళ్లడం లేదు. విద్య,వైద్య రంగాలు, కమ్యూనికేషన్, రోడ్లు రవాణా రంగం అభివృద్ది చేసి, ప్రజలు స్వయం సమృద్ది సాగించేలా పాలన సాగించాలన్న ఆలోచన చేయడం లేదు. వనరులను ఉపయోగించి దేశాన్ని ఆర్థికంగగా బలోపతేం చేయాలన్న సంకల్పం కానరావడం లేదు. రాష్ట్రాలు కూడా ప్రజాకర్షక పథకాలతో డబ్బుల పందేరం చేయడం ద్వారా..ప్రజలు చెమటోడ్చి పన్నుల రూపంలో కట్టిన డబ్బులు వృదా చేయకుండా చూడాలి. ఇలాంటి పథకాలపై కేంద్రం అజమాయిషీలో నియంత్రణ ఉండాలి. పండగలు, పబ్బాలు, కులాలు,మతాల పేరుతో డబ్బులను విచ్చలవిడిగా ఖర్చు చేయకుండా, కేవలం అభివృద్ది పథకాలకు మాత్రమే ఖర్చు చేయగలగాలి. జిఎస్టీ ఆమోదించినప్పుడే వ్యక్తం అయిన అభ్యంతరాలను గమనించి పెద్దమొత్తంలో పన్నుల విధింపును ఆలోచన చేసివుంటే బాగుండేది. తొలుత వసూళ్లకు అలవాటు పడి ,ఇప్పుడు జిఎస్టీ తగ్గింపు వల్ల నష్టం వస్తోందని ప్రకటించడం కేవలం వ్యాపారధోరణి తప్ప మరోటి కాదు. నిర్మాణరంగానికి అత్యంత కీలకమైన సిమెంటు, పెయింట్లను మాత్రం విలాస వస్తువుల జాబితాలో ఉంచడం వల్ల నిర్మాణ రంగం కుదేలయ్యింది. సామాన్యులు ఇంటిని కట్టుకునే అవకాశం లేకుండా చేశారు. ఇలా చెబుతూ పోతే జిఎస్టీ ధరాఘాతాలపై పుస్తకాలే రాయొచ్చు. అయితే జిఎస్టీ అమలు కోసం తొందరపాటు ప్రదర్శించిన సమయంలోనే దీనిపై సవాలక్ష అనుమానాలు, అభ్యంతరాలు ఉన్నాయని విపక్షాలు గగ్గోలు పెడుతున్నా, వ్యాపారులు ఆందోళన చేస్తున్నా తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నచందంగా మోడీ సర్కార్ దూకుడుగా అమలు చేసింది. అనేక అంశాలపై ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా అభ్యంతరాలు వ్యక్తం చేసినా అవి చెల్లబాటు కాలేదు. జీఎస్టీకి అమలుకు కేంద్రం వ్యవహరిస్తున్న తీరే తమను ఆందోళనకు గురిచేస్తోందని పలు రాష్ట్రాలు చెప్పినా ఫలితం లేకుండా పోయింది.కేవలం వ్యాపార ధోరణితో తీసుకున్న నిర్ణయం తప్ప పాలనా సంస్కరణ అనడానికి లేకుండా చేశారు. నేటికీ వ్యాపారుల్లో ముఖ్యంగా చిన్న, మధ్య తరహా వర్తకులు ఆందోళన చెందుతున్నా పట్టించుకోవడం లేదు. నోట్లరద్దు సమయంలో వ్యవహా రించిన తొందరపాటునే ఇక్కడా ప్రదర్శిస్తున్నారు. దుష్పరిణామాలు వస్తున్నా సరిదిద్దుకోవడం లేదు. ఎందుకంటే పెద్దనోట్ల రద్దు తరవాత పడుతున్న కష్టాలు ఇంకా కొనసాగుతున్నాయి. ఇకపోతే జిఎస్టిపై చిన్న, మధ్యతరగతి వ్యాపారులు ఆందోళనతో ఉన్నారు. అభ్యంతరాలకు అవకాశం ఇవ్వకుండా ఒకే దేశం ఒకే పన్ను విధానం అంటూ అమలులోకి తీసుకుని వచ్చాక గానీ ప్రజలకు జిఎస్టీ అంటే ఏమిటో తెలిసింది. ఏకీకృత పన్ను విధానం అమల్లోకి వచ్చిందే తప్ప ఆర్థిక సంస్కరణలు అనడానికి వీల్లేకుండా చేసింది. ఇలాంటి పాలకులు చేస్తున్న విన్యాసాలకు ప్రజలు బలవుతున్నారు. కరోనా తరవాత ప్రజలు ఆర్థికంగా కుంగిపోయారు. చేయడానికి పనులు లేక బతుకీడుస్తున్నారు. చాయ్ అమ్మిన వారికి సామాన్యుల కష్టాలు తెలుస్తాయని అంటారు. కానీ దబ్బున్న వాడికి ఊడిగం ఎలా చేయాలో మన నేతలు చేసి చూపిస్తున్నారు.

పృధ్వీరాజ్ గోసుకొండ
ఎడిటర్

# గృహనిర్మాణ రంగానికి గడ్డుకాలం

**జిఎస్టీ వడ్డింపులతో కోలుకోని నిర్మాణరంగం ● సామాన్యులకు దూరంగా గృహ విధానం**



**న్యూఢిల్లీ, మే 18 (అక్షర వెలుగు):** కేంద్రం జిఎస్టీపై తీసుకుంటున్న కఠిన చర్యల కారణంగా నిర్మాణ రంగం పూర్తిగా సంక్షోభంలో పడింది. సామాన్యులు అసలు ఇల్లు కొనాలన్న ఆలోచనలో లేరు. ప్రభుత్వాలు కట్టించే ఇంటి కోసం ఎదురు చూస్తున్నారు. తెలంగాణలో డబుల్ ఇళ్లకు డిమాండ్ పెరిగింది. గుడ్డిలో మెల్ల అన్న చందంగా తెలంగాణలో డబుల్ ఇళ్ల కార్యక్రమానికి ఆదరణ వస్తోంది. పేదలు తమకు కూడా ఓ ఇల్లు కావాలని సర్కార్ వైపు చూస్తున్నారు. సొంత జాగా ఉన్న వారికి మూడు లక్షల సాయం ప్రకటించిన సిఎం కెసిఆర్ దానిని పెంచుతారేమో అన్న ఆశలో ప్రజలు ఉన్నారు. ఎపిలోనూ జగనన్న కాలనీలతో హడావిడి జరుగుతోంది. గృహనిర్మాణ రంగానికి పెద్ద ఎత్తున ప్రాధాన్యం ఇస్తున్నారు. సిమెంట్, గృహసంబంధ వస్తువులపై జిఎస్టీ 18 శాతం జిఎస్టీ కారణంగా వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. హైదరాబాద్ లాంటి నగరంలో కోటి లేనిదే ఓ డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ రావడం లేదు. పేదలు, మధ్యతరగతి వారికి గృహనిర్మాణం భారం అయ్యిందన్న ఆందోళనలను జిఎస్టీ మండలి పక్కన పెట్టింది. పన్ను అధికమయితే నల్లబజారు బెడద కూడా పెరుగు తుందని వస్తున్న ఆందోళనలను పట్టించుకోవడం లేదు. భవన నిర్మాణ రంగ వస్తువులపై తలకు మించిన పన్ను వేయడం వల్ల దాని భారం నేరుగా ప్రజలపై పడుతుంది. ఇల్లు కొనుక్కోవాలన్న తపనలో ఉన్న వారికి మరింత భారం అవుతోంది. పన్ను చెల్లింపు విధానాన్ని మరింత సరళతరం చేయాలని, జీఎస్టీ నెట్‌వర్క్‌లో ఉన్న ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నా పట్టించుకోకుండా మండలి తనపెడ ధోరణిలోనే ముందుకు సాగడం కారణంగా విపరీత పరిణామాలు చోటుచేసుకోనున్నాయి. పెట్రోలు, డీజిల్, సహజవాయువు, విమాన ఇంధనం, ముడి చమురును కూడా జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని ప్రజలతో పాటు పార్టీలు కూడా కోరుతున్నారు. పెట్రోలియం ఉత్పత్తులను, ఆల్కహాల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకుని రావాలని ఎప్పటి నుంచో కోరుతున్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రత్యేక విధానం ఉండాలని అభిప్రాయ డుతున్నారు. ప్రస్తుతం ప్రతి నెలా మూడు రకాల రిటర్నులు సమర్పించే బదులు, మూడు నెలలకు ఒకసారి సమర్పిస్తే బాగుంటుందని మండలి భేటీలో పలువురు అభిప్రాయపడ్డారు. అయితే గృహనిర్మాణంపై పన్నులు తగ్గించకపోవడం సరికాదు. దీనిపై తక్షణం పునరాలోచన చేయాలి. దీనిపై ఆదాయాన్ని ఆశించడం తో గృహనిర్మాణ రంగం కుదేలు అవుతోంది. ఇకపోతే చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై భారం మోపకూడ దని, అసంఘటిత రంగాన్ని తొక్కిపెట్టకూడదని పలువురు పేర్కొంటున్నారు. నిర్మాణరంగంతో పాటు, అనుబంధ రంగాల్లో 5శాతం పన్ను మాత్రమే ఉంటే సామాన్యులకు మేలుకలుగుతుందని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అయితే ఇప్పటికైనా ఇలాంటి వస్తువులపై పన్ను భారం తగ్గించకుంటే దేశంలో గృహనిర్మాణ రంగం కేవలం పెద్దలకు మాత్రమే ప్రత్యేకమని చెప్పుకోవాల్సి వస్తుంది. జీఎస్టీ మండలి చేసిన సిఫార్సులు మన పౌరులకు మరింత మేలు చేస్తాయన్న వాదననుంచి కేంద్రం బయటపడాలి. జీఎస్టీని బలోపేతం చేస్తాయి. కేంద్రం అహంకారాన్ని విడిచిపెట్టి తప్పు దిద్దుకోవాలని, దేశ ప్రజలు చెబుతున్న విషయాన్ని వినాలి. ప్రభుత్వం చిన్న మధ్య తరహా వ్యాపారాల వెన్ను విరిచిందని, లక్షలాది ఉద్యోగాలను పోగొట్టిందని తాజా గణా÷–కాలు చెబుతున్నాయి.

# పల్లె,పట్టణ ప్రగతిపై అధికారులతో సిఎం కెసిఆర్ ఉన్నతస్థాయి సమీక్ష




- ధ్వంసమైన తెలంగాణను పునర్నిర్మిస్తున్నాం
- పల్లెపట్టణ ప్రగతి కార్యక్రమాలతో దేశంలోనే ఆదర్శం
- పలు గ్రామాలకు అవార్డులే ఇందుకు నిదర్శనం
- ఆజాదీకా అమృత్మహోత్సవాలు జరుపుకుంటున్నా తొలగని చీకట్లు
- గ్రామాలకు నేరుగా కేంద్రం నిధులపై సిఎం కెసిఆర్ అసహనం
- రాష్ట్రాల సమస్యలు కేంద్రానికి ఎలా తెలుస్తాయని వ్యాఖ

**హైదరాబాద్, మే 18 (అక్షర వెలుగు):** ధ్వంసమైన తెలంగాణను పునర్ నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. ఎన్నో కష్టాలు అధిగమించి దేశం గర్వించేలా తెలంగాణను అభివృద్ధి చేస్తున్నామంటూ.. దీనిని తిరిగి బాగు చేసుకోవడానికి చాలా కష్టపడాల్సి వస్తుందన్నారు. పల్లె, పట్టణ ప్రగతికి దేశ వ్యాప్తంగా గుర్తింపు లభించిందని కేసీఆర్ పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీ నుంచి చేపట్టబోయే పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలపై మంత్రులు, మేయర్లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, సంబంధిత శాఖల కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్లతో ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కేసీఆర్ ఈ కార్యక్రమాల అమలుపై దిశానిర్దేశం చేసారు. మనం చేస్తున్న పనిని ఇతరులు గుర్తించడమే ప్రగతికి కొలమానమనీ, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలకు దేశవ్యాప్తంగా విశేషమైన గుర్తింపు, ఆదరణ లభించడం పట్ల సీఎం కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. రెండు పర్యాయాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ గ్రామాల్లో మొదటి దశలో పదికి పది గ్రామాలు, రెండవ దశలో 20కి 19 గ్రామాలు తెలంగాణ నుంచే ఎంపిక కావడం గొప్ప విషయమని అన్నారు. ఈ దిశగా కృషి చేసిన పంచాయతీరాజ్ శాఖను, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును సీఎం కేసీఆర్ అభినందించారు. ప్రజల సంక్షేమం దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న కార్యాచరణలో అధికారులు శ్రద్దాసక్తులతో, చిత్తశుద్ధితో పాల్గొన్నప్పుడే ఫలితాలు సాధ్యమవు తాయని కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ నూతన పంచాయతీ రాజ్ చట్టం తెచ్చినప్పుడు పలువురు పలు అనుమానాలను వ్యక్తం చేశారు. కానీ నేడు వారి అనుమానాలను పటాపంచలు చేసి తెలంగాణ పల్లెలను అభివృద్ధి పథాన నడిపించుకుంటున్నామన్నారు. ప్రతి గ్రామానికి మౌలిక వసతులను ఏర్పాటు చేసుకొని ప్రగతి సాధిస్తున్నాం. ప్రతీ పల్లెలో ఇవ్వాల ఒక ట్రాక్టర్ ను ఏర్పాటు చేసుకొని అభివృద్ధి చేసుకున్నాం. ప్రభుత్వం చేపట్టిన చర్యలు నేడు గ్రామాల్లో స్ఫూర్తిని నింపాయని సీఎం తెలిపారు. తాను గతంలో చెప్పినట్టు ఎస్కే డే ప్రారంభించిన పంచాయతీ రాజ్ వ్యవస్థ ఒక ఉద్యమం. కానీ నేడు అందులో రాజకీయాలు ప్రవేశించి అవి అన్ని రకాలుగా పంచాయతీ రాజ్ స్ఫూర్తి చంపివేయబడ్డదని కేసీఆర్ అన్నారు. దేశంలో ప్రారంభమైన సహకార ఉద్యమం కూడా కలుషితం చేయబడ్డది. ఇటువంటి అరాచక మైన, నిర్లక్ష్యమైన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డది. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభ దశలో తీసుకున్న నిర్ణయాలు, ఎంచుకున్న ప్రాధాన్యతా క్రమాలు కొందరికి జోక్ లాగా కనిపించాయి. తెలంగాణ వచ్చిన ప్రారంభంలో తాను అటవీ శాఖ, అడవుల పరిరక్షణ మీద సమీక్ష సమావేశం నిర్వహిస్తే ఈ అడవులేంది అని కొందరు నవ్వుకున్నారు. కానీ నేడు దేశ పర్యావరణం, పచ్చదనంలో భాగస్వామ్యం పంచుకోవడంలో తెలంగాణ అగ్రభాగాన నిలిచింది. తెలంగాణ వచ్చేనాటికి అస్తవ్యస్తంగా, యుద్ధవాతా వరణంతో కూడుకొని ఉన్న గ్రామీణ మంచినీటి వ్యవస్థను ఇవాళ దేశం గర్వించేలా మిషన్ భగీరథ ద్వారా తీర్చిదిద్దుకున్నాం. ఇంటింటికి స్వచ్ఛమైన త్రాగునీటిని అందిస్తున్న పరిస్థితి దేశంలోని మరే రాష్ట్రంలోనూ లేదని కేసీఆర్ స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో జరిగిన తెలంగాణ అభివృద్ధిని ఇటీవల కొన్ని జాతీయ మీడియా చానెల్స్ ప్రసారం చేశాయని కేసీఆర్ గుర్తు చేశారు. ఇది చూసిన ఇతర రాష్ట్రాల వారికి ఆశ్చర్యం కలిగింది. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి గురించి తనకు ఫోన్లు చేసి అడుగుతున్నారు. అంటే మనం అనతికాలంలో అనితర సాధ్యమైన అభివృద్ధిని సాధించాం. ఇందులో భాగస్వాములైన ప్రజా ప్రతినిధు లను, ప్రభుత్వ యంత్రాంగాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని సీఎం పేర్కొన్నారు. ఇదిలావుంటే కేంద్రంపై ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి మండిపడ్డారు. కేంద్రమే నేరుగా పల్లెలకు నిధులు పంపడం చాలా చిల్లర వ్యవహారమని నిప్పులు చెరిగారు. రాష్ట్రాలద్వారా కాకుండా కేంద్రమే నేరుగా ఢిల్లీ నుంచి అమలు చేయాలనుకోవడం సమర్థనీయం కాదని సీఎం అన్నారు. సమీక్ష సందర్భంగా ఈ విషయాన్ని మంత్రులు, అధికారుల దృష్టికి సీఎం తీసుకొచ్చారు. పంచాయతీ రాజ్ వ్యవస్థలో మూడంచెల విధానం వచ్చిన తర్వాత నాటి రాజీవ్ గాంధీ నుంచి నేటి వరకు ప్రధాని పదవిలో ఉన్నవారు రాష్ట్రాలను నమ్మకుండా, కేంద్రమే నేరుగా ప్లలెలకు నిధులు పంపడం చాలా చిల్లర వ్యవహారంగా ఉన్నదని సీఎం మండిపడ్డారు. జవహర్ రోజ్ గార్ యోజన, ప్రధాని గ్రామ సడక్ యోజన, నరేగా వంటి పథకాలను రాష్ట్రాల ద్వారా కాకుండా కేంద్రమే నేరుగా ఢిల్లీ నుంచి అమలు చేయాలనుకోవడం సమర్థనీయం కాదన్నారు. ÷రాష్ట్రాల్లో నెలకొన్న స్థానిక పరిస్థితులు రాష్ట్ర ప్రభుత్వాలకే తెలుస్తాయని కేసీఆర్ తెలిపారు. రోజువారి కూలీల డబ్బులు కూడా నేరుగా ఢిల్లీ నుంచి కేంద్రమే పంచాలనుకోవడం సరైన విధానం కాదు. 75 సంవత్సరాల అమృత మహోత్సవాల నేపథ్యంలో దేశంలో ఇంకా కరెంటు లేక పల్లెలు, పట్టణాలు చీకట్లలో మగ్గుతున్నాయి. త్రాగునీరు, సాగునీరు లేక ప్రజలు రోడ్ల మీదకు ఎక్కుతున్నారు. విద్య, వైద్యం అనేక రంగాలల్లో రావాల్సినంత ప్రగతి రాలేదు. కేంద్ర ప్రభుత్వం ఇటువంటి అంశాల మీద దృష్టి పెట్టకుండా, రాష్ట్రాల విధులలో జోక్యం చేసుకోవానుకోవడం సమర్ధనీయం కాదని సీఎం అన్నారు. ఈ సందర్భంగా.. పచ్చదనం, పర్యావరణ పరిరక్షణ కోసం తన జీవితాన్ని అర్పించిన పద్మశ్రీ తిమ్మక్క(110) మంత్రులు, ఉన్నతాధికారుల సమక్షంలో సీఎం కేసీఆర్ ఘనంగా సన్మానించారు. తిమ్మక్క కర్ణాటక రాష్ట్రానికి చెందిన మహిళ. ఆమె పర్యావరణ పరిరక్షణకు తన జీవితాన్ని అంకితంచేశారు. ధాన్యం సేకరణ, వైకుంఠధామాలు, మార్కెట్ల నిర్మాణం, ప్రకృతి వనాల అభివృద్ధిపై చర్చిస్తున్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణపై చర్చించారు.ఈ నెల 20వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మరో దఫా పల్లెప్రగతి, పట్టణప్రగతి కార్యక్రమాన్ని చేపట్టాలని ఇప్పటికే నిర్ణయించారు. ఇప్పటి వరకు నిర్వహించిన పల్లె,పట్టణప్రగతి అమలు, పురోగతిని కేసీఆర్ సమీక్షించారు. అందులో చేపట్టిన పనులు, వాటి పురోగతి, పారిశుధ్య నిర్వహణ, తదితరాలపై పూర్తి స్థాయిలో చర్చించారు. శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న మరో విడత కార్యక్రమాల నిర్వహణ, ప్రణాళికపై ప్రజాప్రతినిధులు, అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేసారు.

## కూతరు వివాహానికి కెసిఆర్‌ను ఆహ్వానించిన మంత్రి శ్రీనివాసగౌడ్



**హైదరాబాద్, మే 18 (అక్షర వెలుగు):** ఈ నెల 26 న హైదరాబాద్‌లో జరిగే తన కూతురు వివాహానికి రావాల్సిందిగా సీఎం కేసీఆర్ ను మంత్రి శ్రీనివాసగౌడ్ కోరారు. ఈ మేరకు బుధవారం కూతురు వివాహ పత్రికను మంత్రి శ్రీనివాస్ గౌడ్ కెసిఆర్‌కు అందచేసి ఆహ్వానించారు. ఆయన వెంట ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కూడా ఉన్నారు.

## తెలంగాణ రైతులకు అండగా నిలుద్దాం

**అమ్ ఆద్మీ పార్టీ సెర్చ్ కమిటీ చైర్ పర్సన్ ఇందిరాశోభన్**




**హైదరాబాద్, మే 18 (అక్షర వెలుగు):** ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర సెర్చ్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి ఇందిరా శోభన్ అధ్యక్షతన బుధవారం రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యాలయంలో కొత్తగా నియమించిన ఆఫీస్ బెరర్స్ తో సమావేశం జరిగినది. ఢిల్లీ పర్యటనలో ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర సెర్చ్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి ఇందిరా శోభన్ రాష్ట్ర ఎలక్షన్ ఇంచార్జి అడ్వకేట్ సోమనాథ్ భార్టితో సమా వేశం ముగించుకొని వచ్చి, బుధవారం రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యాలయంలో కొత్తగా నియమించిన ఆఫీస్ బెరర్స్‌తో సమావేశం నిర్వహించారు. 17 లోకసభ ఆప్ కన్వీనర్‌లు మొదట రైతుల ధాన్యము ఆరబోసే కల్లాలను సందర్శించి రైతుల సమస్యలు తెలుసుకొని సమస్యల పరిష్కారము కొరకు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాలు అందచేయాలని వారికి నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనజేషనల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ కన్వీనర్ డాక్టర్ దిడ్డీ సుధాకర్ రాష్ట్రములో పార్టీ పటిష్టతకు తన అనుభవాన్ని ఉపయోగించి కృషి చేస్తానని తెలిపారు, క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ అంతటి హరి ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడిన తన ఆశయం నెరవేరలేదని అది ఆమ్ ఆద్మీ పార్టీ ద్వారా తప్పక నెరవేరుతుందని తెలిపారు పార్టీ బలోపేతం కొరము అందరినీ కలుపుకొని పోయి క్రమ శిక్షణ కలిగిన అప్ సైనికులను తయారు చేస్తానని తెలిపారు, మీడియా ఇంచార్జి డాక్టర్ సోమ శేఖర్ రావు మాట్లాడుతూ పార్టీ అధికార ప్రతినిధులు ఇకనుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతరేక విధానాలు రోజువారీగా ఎండ గడతామని తెలిపారు , పార్టీ రాష్ట్ర కోశాధికారి భూక్యా శోబన్ బాబు పార్టీ అర్ధికముక బలోపేతం చేయడానికి తన బాధ్యతను నిజాయితీ నితహిస్తనని తెలిపారు, తెలంగాణ రాష్ట్రములోని 17 లోక్ సభ స్థానాల ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ లు మాట్లాడుతూ తమపైన నమ్మకముతో లోకసభ నియోజకవర్గం కన్వీనర్ లుగ బాధ్యతలను అప్పగించిన తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ ఇంచార్జి అడ్వకేట్ సోమనాథ్ భార్టికి, పార్టీ చైర్ పర్సన్ శ్రీమతి ఇందిరా శోభన్‌కు కృతజ్ఞతలు తెలిపారు, పార్టీ అభివృద్ధికి వార్డు లెవెల్నుండి జిల్లా లెవెల్ వరకు నిర్మాణము చెయ్యడానికి శాయ శక్తులు కృషి చేస్తామని తెలిపారు. ఇంకా సెర్చ్ కమిటీ సభ్యులు డాక్టర్ అన్సారీ,పార్టీ పి ఆర్ ఓ సయ్యద్ గఫార్ , సీనియర్ నాయకులు అబ్దుల్ పాల్గొన్నారు.

## తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కార్ రావాల్సిందే

(మొదటి పేజి తరువాయి) మంది సభ్యులను నియమించామని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రం వేల కోట్ల రూపాయలు ఇవ్వడానికైనా సిద్ధంగా ఉందన్న బండి... కానీ దానికి కేసీఆర్ ప్రభుత్వం సహకరించడం లేదని ఆరోపించారు. కేవలం కేంద్రాన్ని బదనాం చేయడమే పనిగా పెట్టుకున్నారని తెలిపారు. ప్రజల కష్టాలు తీరాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావల్సిందేనంటూ నొక్కి చెప్పారు. అంతే కాదు ప్రతీ ఏడాదీ జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని బండి సంజయ్ స్పష్టం చేశారు. తెలంగాణ సమాజానికి ఒక భరోసా వచ్చింది... అట్టడుగు ప్రజలకు అండగా బీజేపీ ఉన్నదని బండి చెప్పారు. అంతే కాకుండా ప్రధాని మోడీ తో కలిసి పోలింగ్ బూత్ కమిటీలతో సమావేశం నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఇక సీఎం కేసీఆర్, ఆయన తనయుడు కేటీఆర్ పై బండి నిప్పులు చెరిగారు. కేటీఆర్ సైకోలాగా మారాడని, అందుకే ఇష్టం ఉన్నట్టు మాట్లాడుతున్నాడంటూ వ్యాఖ్యానించారు. ప్రధాని అని మర్చిపోయి కేటీఆర్ కామెంట్స్ చేశారని విమర్శించారు. సీఎం కేసీఆర్ కు సన్ స్ట్రోక్ గ్యారంటీ... ప్రభుత్వానికీ సన్ స్ట్రోక్ గ్యారంటీ అంటూ సెటైరికల్ కామెంట్స్ చేశారు. ఇక రానున్న ఎన్నికల నేపథ్యంలో బండి సంజయ్ పలు ఆసక్తి కరమైన వ్యాఖ్యలు చేశారు. అన్ని సర్వేల్లోనూ భాజపాకు తప్ప కాంగ్రెస్, టీఆర్ఎస్ లకు ఎక్కడా స్థానాలు లేవన్న ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా ఆయన శ్రీలంకలో కుటుంబ పాలన ఉంటే పరిస్థితి ఏమైంది..? అంటూ ప్రశ్నించారు. ఇప్పటికే జీతాలు, పెన్షన్స్ ఇవ్వలేని పరిస్థితి తెలంగాణకు వచ్చిందని... కానీ శ్రీలంక పరిస్థితి రావద్దంటూ బండి సంజయ్ అన్నారు. వీటికి తోడు నిత్యావసరాల ధరలు పెంచి ప్రజలను ఇంకా ఇబ్బందులు గురి చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం టాక్స్ తగ్గించినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తగ్గించడం లేదని చెప్పారు.

## పద్మశ్రీ తిమ్మక్కను సన్మానించిన సిఎం కెసిఆర్

(మొదటి పేజి తరువాయి) కోరుకున్నారు. మంచి పనిలో నిమగ్నమైతే, గొప్పగా జీవించొచ్చని, మంచి ఆరోగ్యంతో ఉంటారనటానికి పద్మశ్రీ తిమ్మక్క నిలువెత్తు నిదర్శనమని, అందరూ ఆ బాటలో నడవాలని కేసీఆర్ ఆకాంక్షించారు.



## ఆదిలాబాద్ సిసిఐ అమ్ముతుంటే బిజెపి ఏం చేస్తోంది

(మొదటి పేజి తరువాయి) కవిత ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ ఆస్తులను అమ్ముతున్నారు, వాటి ద్వారా వచ్చే డబ్బుతో అసలు ఏం చేయబోతున్నారు అని చెప్పే చిత్తశుద్ధి బీజేపీ నాయకులకు ఉందా? అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏదైనా కొత్త ఫ్యాక్టరీ పెట్టబోతున్నారా? లేదా ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయినటువంటి కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం చేయబోతున్నారా? కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తారా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణలో ఉన్నటువంటి సింగరేణి బొగ్గు గనులను, ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీతో పాటు ఇతర ప్రభుత్వరంగ సంస్థలను అమ్మడం ద్వారా మీరు ఏం సాధించాలని అనుకుంటు న్నారని కవిత నిలదీశారు. దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ గురించి ప్రధాని మోదీని కేసీఆర్ స్వయంగా కలిసి చర్చించారని కవిత తెలిపారు. కేటీఆర్ కూడా అనేకసార్లు కేంద్రానికి లేఖలు రాశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తామని ముందుకు వచ్చినా కూడా సిమెంట్ ఫ్యాక్టరీని అమ్మకానికి పెట్టడం వెనక ఉన్న అర్థం ఏమిటని అడిగారు. కొన్ని వేల కుటుంబాలు ఆధారపడ్డ ఫ్యాక్టరీని మూసివేసి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న బీజేపీ పార్టీని అడుగడుగునా ప్రశ్నించాలని కవిత ప్రజలకు పిలుపునిచ్చారు.

# పరిశోధన కేంద్రాలుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు




**కరీంనగర్, మే 18 (అక్షర వెలుగు):** శాతవాహన పరిధిలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను పి.హెచ్.డి . పరిశోధనా కేంద్రాలుగా గుర్తించాలని శాతవాహన విశ్వవిద్యాలయం వి.సి. ప్రొఫెసర్ సంకసాల మల్లేష్ గారికి తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కె. సురేందర్ రెడ్డి ఆధ్వర్యములో సంఘ బాధ్యులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వి.సి.గారితో సంఘబాధ్యులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోగల అనేక సదుపాయాల గురించి చర్చించారు. ఇటీవల ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అనేక నూతన డిగ్రీ మరియు పి.జి కోర్సులు రావడమే కాకుండా, విద్యార్థుల సంఖ్య కూడా గణీయంగా పెరిగిందన్నారు. పూర్వ వైభవం సంతరించుకొంటున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను పిహెచ్.డి. పరిశోధనా కేంద్రాలుగా గుర్తిస్తే విద్యార్థులకు పరిశోధన సౌకర్యాలు అందుబాటులోకి రావడమే కాకుండా, పరిశోధనావకాశాలు విస్తరించగలవన్నారు. స్థానిక ఎస్. ఆర్. ఆర్. డిగ్రీ కళాశాల, మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలను పరిశోధనా కేంద్రాలుగా గుర్తించి, మిగితా కళాశాలలన్నింటిని వాటి పరిధిలో పరిశోధనకు అవకాశం కల్పించాలన్నారు. అదే విధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అర్హతగల అధ్యాపకులందరికి పి.హెచ్.డి పర్యవేక్షులుగా అవకాశం కల్పించాలని కోరారు. వీటన్నింటికీ వి.సి.గారు సానుకూలంగా స్పందించనట్లు వారు తెల్పారు. వినతి పత్రం సమర్పించిన వారిలో టి జి సి జి టి ఎ శాతవాహన విశ్వవిద్యాలయం కోఆర్డినేటర్ డా. కె. మల్లారెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డా. జి.శ్రీనివాస్, డా.ఎ.శ్రీనివాస్, టి.కరుణాకర్ ఉన్నారు.

## బిజెపి ఎస్టి మోర్చా శాఖ పిలుపుమేరకు కరీంనగర్
# పట్టణ మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేత



**కరీంనగర్, మే 18 (అక్షర వెలుగు):** బిజెపి ఎస్టి మోర్చా శాఖ పిలుపుమేరకు రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో సంబంధిత మండల అధికారి కి తెలంగాణలో ఎస్టీల రిజర్వేషన్ శాతం పెంపునకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది, అందులో భాగంగా కరీంనగర్ పట్టణ మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, తెలంగాణ రాష్టంలో గిరిజనులకు జనాభా దామాషా ప్రకారం మేమెంతమందిమో మాకంత వాటా కావాలని అనేక సంవత్సరాలుగా బీజేపీ అనేక రకాలైన పోరాటాలు చేస్తూ రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తూనే ఉన్నది. తెలంగాణలో 9.08 శాతం ఉన్నటువంటి గిరిజనులకు, మొత్తం 12 శాతం రిజర్వేషన్ ఇస్తాం అని రాష్ట్ర ముఖ్యమంత్రి KCR 2017లో గిరిజన రిజర్వేషన్ బిల్లుతో పాటు BC-E మైనారిటీలకు కూడా 12శాతం బిల్లును జతచేసి, ఇలాంటి బిల్లులు రాజ్యాంగ వ్యతిరేకం అని తెలిసి కూడా కావాలనే మోసపూరిత ఆలోచనతో మైనారిటీ మరియు గిరిజన బిల్లులను, అనగా కులానికి మతానికి జతకట్టి బిల్లును కేంద్రానికి పంపించి చేతులు దులుపుకొని కేంద్ర ప్రభుత్వంపై తోసేయడం జరిగింది. కావున ఇట్టి బిల్లును విడదీసి కేంద్రానికి పంపిస్తే కేంద్ర ప్రభుత్వం గిరిజన రిజర్వేషన్ బిల్లును అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నది. రాష్ట్ర ముఖ్యమంత్రికి నిజంగా గిరిజమలపైనా మక్కువ ఉండుంటే, ఆనాడు 1986లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ముఖ్యమంత్రి గా ఉన్నటువంటి దివంగత నేత రామారావు 4 శాతం ఉన్నటువంటి గిరిజర్వేషన్ని 6 శాతానికి 167 ద్వారా పెంచడం జరిగింది. గిరిజన జాతి కి జరుగుతున్నా అన్యాయాన్ని ఈ ముఖ్యమంత్రి గుర్తించి ఉండుంటే ఎప్పుడో నూతన GO ద్వారా రాష్ట్రం ఏర్పడినప్పుడే బిల్లు పెట్టి ఆమోదం చేసేవారు. గిరిజన రిజర్వేషన్ ఇవ్వని కారణంగా ఈరోజుకి రాష్ట్రం ఏర్పాటై 8 సంవత్సరాలు కావస్తున్నా గిరిజన బిడ్డలు అన్ని రకాలుగా విద్య, ఉపాది, ఉద్యోగ రంగాల్లో నష్టపోతూనే ఉన్నారు. గిరిజన రేజర్వేషన్లు పెంచుకొనుటకు కేంద్ర ప్రభుత్వ అనుమతి అవసరం లేదు. కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు రిజర్వేషన్ ఇవ్వకూడదనే దురహంకారంతో ముస్లిం మైనారిటీ కి సంబంధించిన %దీజ-జు% బిల్లుని తెరపైకి తీసుకొచ్చి' రెండిటిని కేంద్రానికి పంపించి అటు ముస్లింలకు మరియు గిరిజనులకు ఇద్దరికీ కూడా మోసం చేస్తూ కేంద్రం పైకి నెట్టేసి చేతులు దులుపుకోవడం జరిగింది. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చే రిజర్వేషన్ అంశం ఏమి కొత్తగా ఇవ్వట్లేదు కేవలం జనాభా దామాషా ప్రకారం 9.08 శాతం ఉన్నారు కాబట్టి రిజర్వేషన్ని పెంచమని కోరుతున్నాం. అదే నూతనంగా ప్రతిపాదించినటువంటి BC E రిజర్వేషన్ కేంద్రం అనుమతి అవసరం కానీ గిరిజన రిజర్వేషన్ పెంచడానికి కేంద్రం అనుమతి అక్కర్లేదు. ఇంద్ర సహానీ కేసులో ఉన్నటువంటి 50శాతం నిబంధన కూడా కేవలం వెనుకబడిన తరగతులకు మాత్రమే వర్తిస్తుంది. కావున గిరిజనులకు రాజ్యాంగ బద్దంగా రావాల్సిన 10శాతం గిరిజన రిజర్వేషన్ హక్కును రాష్ట్ర ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లో ఐనా అమలు చేయాలనీ G.O. తీసుకురావాలని డిమాండ్ చేస్తూ బీజేపీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. ఎస్టి మోర్చా కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు కట్టా రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి కార్యక్రమంలో, ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా కార్యదర్శి, మరియు ఎస్టి మోర్చా జిల్లా ఇన్చార్జి రాపర్తి ప్రసాద్, మరియు భారతీయ జనతా పార్టీ ఎస్టి మోర్చా నాయకులు సార్ల అనిల్, మొగిలి శ్రీనివాస్, పవన్ కుమార్, అజయ్, కుడి అవినాష్, మాన పార్టీ రాజు, గూగులోతు రవి.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి



**నాగార్జునసాగర్, మే 18 (అక్షర వెలుగు):** నందికొండ మున్సిపాలిటీ ఐదో వార్డ్ కౌన్సిలర్ రమేష్ జి సోదరుడు నర్సింగ్ నిర్మల దంపతుల కుమారుడు సందీప్ శ్రావణి వివాహ వేడుక కార్యక్రమ బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రమేష్ జి, ఈశ్వర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్‌లు పెంచాలని తాసిల్దార్‌కి వినతి

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గండేపల్లి సత్యం డిమాండ్



**ములుగు, మే 18 (అక్షర వెలుగు):** ఏటూరునాగారం మండల కేంద్రంలోని గిరిజన మోర్చా మండల అధ్యక్షులు కొప్పుల బక్కయ్య ఆధ్వర్యంలో ఏటూరునాగారం తహసిల్దార్ రవీందర్‌కి గిరిజనులకు జనాభా దామాషా ప్రకారంగా మేము ఎంత మందిమొ మాకంత వాటా కావాలని గిరిజన రిజర్వేషన్ పెంపు కోసం మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ ఏటూరునాగారం మండల అధ్యక్షులు గండేపల్లి సత్యం హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రంలో గిరిజన రిజర్వేషన్ల పెంపు విషయం కోసం రాష్ట్ర ప్రభుత్వం పూర్తి అధికారం ఉంటుందని కేసీఆర్ 2017 మేనిఫెస్టోలో పెట్టిన విధంగా గిరిజనులకు రిజర్వేషన్ 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు జనాభా దామాషా ప్రకారంగా మేము ఎంత మంది ఉన్నాము మాకు అంత రిజర్వేషన్ కావాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గండేపల్లి సత్యం ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే గిరిజనులకు దామాషా పద్ధతి ప్రకారంగా రిజర్వేషన్లు కూడా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం సత్యం మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈక మహాలక్ష్మి ఒబిసి మండలాధ్యక్షులు శ్రీను బూత్ కమిటీ సభ్యులు పలక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలంక పరిస్థితులే తెలంగాణలోనూ ఉన్నాయి

(మొదటి పేజీ తరువాయి) పేర్కొన్నారు. త్వరలో తమ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. అధికారంలోకి రాగానే రైతు డిక్లరేషన్ వందశాతం అమలు చేస్తామని, ఆ బాధ్యత తానే తీసుకుంటానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 30 రోజుల్లోనే రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. తెలంగాణ వచ్చాక ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల పాలుచేసిందని మీట్‌ద ప్రెస్‌లో రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులన్నీ.. 60 ఏళ్ళల్లో కాంగ్రెస్ తో పాటు ఇతర పార్టీలు అధికారంలో ఉండి.. 69 వేల కోట్లే అప్పు చేస్తే.. కేసీఆర్ ఈ ఏడేళ్లల్లోనే 5 లక్షల కోట్ల అప్పు చేసిందన్నారు. శ్రీలంకలానే తెలంగాణ లోటు బ్జడెట్ లో ఉందన్నారు. శ్రీలంక ప్రజలు తరిమికొట్టినట్లే తెలంగాణ ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని తరిమి కొట్టే రోజులు దగ్గరపడ్డాయన్నారు. రాజపక్సే కుటుంబం దోచుకున్నట్లే కేసీఆర్ కుటుంబం ఇక్కడ దోచుకుంటుందన్నారు.

# బాధిత కుటుంబానికి సాయం అందించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా



**ములుగు, మే 18 (అక్షర వెలుగు):** గోవిందరావుపేట మండల కేంద్రంలోని బాధిత కుటుంబానికి సాయం అందించిన సర్వర్ చారిటబుల్ ట్రస్టు పౌండేషన్ వ్యవస్థాపకులు ములుగు భుపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సహృదయాన్ని చాటుకున్నారు ములుగు జిల్లా గోవిందరావుపేట మండల కేంద్రానికి చెందిన పొట్లూరి మధు ఇటీవలే అనారోగ్యంతో మరణించాడు విషయం తెలుసుకున్న తస్లీమా బుధవారం వెళ్ళివారి కుటుంబ సభ్యులను ఓద్దార్చి పరామర్శించారు కుటుంబ పెద్దను కోల్పోవడం బాధాకరమని ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని తస్లీమా అన్నారు సర్వర్ చారిటబుల్ ట్రస్టు పౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందించి సహృదయాన్ని చాటుకున్నారు సర్వర్ చారిటబుల్ ట్రస్టు పౌండేషన్ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులను సద్వినియోగించుకోవాలి

ఎంపీపీ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు సూడి శ్రీనివాసరెడ్డి



**ములుగు, మే 18 (అక్షర వెలుగు):** గోవిందరావుపేట మండల కేంద్రంలోని పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు సూడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు బుధవారం మండలంలోని పసర జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణా తరగతులకు హాజరైన విద్యార్థులకు ఉచితంగా సంబంధిత పుస్తకాలను వారు అందజేశారు ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసెస్ కి నేను కూడా రోజు ఉత్సాహంగా హాజరవుతానని అనుకొని ఒక్కరోజు మాత్రమే హాజరు కాగలిగానని అన్నారు రాజకీయ రంగంలో ఉండడంవల్ల సాధ్య పడలేదని చెప్పారు అయితే మీకు ఇది చక్కని అవకాశమని దీనిని మీరు చక్కగా ఉపయోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు మీకు అందుబాటులోకి రావడం గొప్పవరమని ఈ పుస్తకాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు అనంతరం పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు కాట్రగడ్డ సతీష్ మాట్లాడుతూ చేద్దామంటే చూద్దాం అంటే కాలం ఆగదని ఏ వయస్సులో చేయాల్సిన వాటిని ఆ వయస్సు లో పూర్తి చేయాలని మీకు అందుబాటులోకి వచ్చిన వెలకట్టలేని ఈ సదావకాశాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని మేధో సంపన్నులైన తీరిక సమయం దొరకని ఎందరో ఉపాధ్యాయులు మన పూర్వ విద్యార్థులు చేసే మంచి కార్యక్రమాలను చూసి స్పందించి ఉచితంగా మన బడి కి సర్వీస్ చేస్తున్నారని అన్నారు వారి కష్టాన్ని చూసి మీరు కష్టపడి చదవాలని వారి విలువైన పాఠాలను సక్రమంగా నేర్చుకొని ఉన్నంతంగా ఎదగాలని ఇతర భాషలు రావడం వల్ల మనిషికి ఎక్కడైనా బతకవచ్చు అనే కాన్ఫిడెన్స్ వస్తుందని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి బొబ్బ క్రాంతి బండారు రమేష్ ఇంచార్జి ఎం రామరాజు సతీష్ రెడ్డి చంద్రశేఖర్ ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ భక్తుల నగర సంకీర్తన




**ములుగు, మే 18 (అక్షర వెలుగు):** ఏటూరునాగారం మండల కేంద్రంలో ఘనంగా హనుమాన్ నగర సంకీర్తన కార్యక్రమం బుధవారం జరిగింది. హనుమాన్ మాలాధారణ దీక్ష తీసుకున్న స్వాములు ప్రత్యేకంగా వ్రతంలో ఆంజనేయస్వామిని అలంకరించి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. మేళతాళాలతో హనుమాన్ పాటలతో భజన చేసుకుంటూ నృత్యాలు చేస్తూ ఊరేగించారు. గ్రామంలోని భక్తులు ముందుకు వచ్చి మంగళహారతులతో స్వాగతం పలుకుతూ కొబ్బరికాయ కొట్టి పూలు పండ్లు పలహారాలు నైవేద్యం సమర్పిస్తూ స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రామాలయ ఆలయ కమిటీ చైర్మన్ సప్పిడి రాము గురుస్వాములు గాడిచర్ల సాంబయ్య, నాగరాజు, మల్లేశం, 40 మంది స్వాముల తో పాటు అధిక సంఖ్యలో హనుమాన్ భక్తులు పాల్గొనడం జరిగింది.

## తడిసిన ధాన్యం కొంటామని రైతులకు కెసిఆర్ భరోసా!



(మొదటి పేజీ తరువాయి) మేయర్లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, సంబంధిత శాఖల కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్లు హాజరయ్యారు. ఇదే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. మొత్తం 56 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటి వరకు 20 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యాన్ని సేకరించినట్లు అధికారులు సీఎంకు తెలిపారు. అకాల వర్షాల కారణంగా అక్కడక్కడ వరిధాన్యం తడుస్తున్న నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంత ఖర్చయినా వెనుకాడకుండా.. తడిసిన ధాన్యంతో పాటు చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కేసీఆర్ స్పష్టం చేశారు. కేంద్రం కొన్నా కొనకున్నా బాయిల్డ్ రైస్‌ను కూడా ఖర్చుకు వెనకాడకుండా రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కేసీఆర్ ఉద్ఘాటించారు.

## ప్రైవేట్ ఉపాధ్యాయుడికి సహాయం అందించిన తహశీల్దార్




**మునుగోడు, మే 18 (అక్షర వెలుగు):** మండలంలోని కిస్టాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నందున విద్యార్థులకు విద్య కొరత ఉందని గ్రహించి గ్రామ పాలకవర్గం ఒక ప్రైవేటు ఉపాధ్యాయుడిని నియమించారు. విద్యను బోధించిన ప్రైవేట్ ఉపాధ్యాయునికి ప్రభుత్వం నుండి జీత భత్యాలు లేనందున గ్రామ సర్పంచ్ రాధా రమేష్ సమాచారంతో తహసీల్దార్ స్పందించారు. తక్షణమే తహశీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. కిష్టాపురం సర్పంచ్ నందిపాటి రాధా రమేష్, ఎంపిటిసి భీమనపల్లి సైదులు ద్వారా బాధిత ప్రైవేటు ఉపాధ్యాయునికి జీత భత్యాలు అందేలా ఏర్పాటు చేశారు.

## ట్రాక్టర్ ప్రమాద ఘటనపై ఎర్రబెల్లి దిగ్భ్రాంతి

ఘటనపై ఫోన్ ద్వారా మంత్రి ఆరా



**హైదరాబాద్, మే 18 (అక్షర వెలుగు):** వరంగల్ జిల్లా ఖానాపురం వద్ద ట్రాక్టర్ బోల్తాపడిన ఘటనలో ఐదుగురు మృతి చెందడంపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి, జరిగిన ఘటన పూర్వాపరాలు తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పెళ్లి సామగ్రి కొనుగోలు చేసేందుకు పర్శతండా నుంచి నర్సంపేటకు ట్రాక్టర్ లో వెళ్తుండగా.. ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామ శివారులోని చెరువు కట్టపై డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో ట్రాక్టర్ కట్ట కింద పడిపోయింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. మరో ఇద్దరు గాయపడగా.. వారిని దవాఖానకు తరలించారు. అక్కడ వారు చికిత్స పొందుతూ.. మృతి చెందారు. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉండగా.. ఇద్దరు పురుషులు ఉన్నారు.

## ట్రాక్టర్ ప్రమాదంతో పెళ్లింట విషాదం

పెళ్లి సరుకుల కోసం వెళ్లి ఐదుగురు మృత్యువాత

**వరంగల్, మే 18 (అక్షర వెలుగు):** వారం రోజుల్లో పెళ్లి ఉండగా... వారి కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. పెళ్లి సామగ్రి కొనుగోలుకు నర్సంపేట వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మరణించారు. వరంగల్ జిల్లాలో ఖానాపురం మండలం అశోక్‌నగర్ శివారు దూసముద్రం చెరువు కట్టపై అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా పడి ఈ ప్రమాదం సంభవించింది. హర్షనాయక్ తండాకు చెందిన ధన్‌సింగ్ కుమార్తె వివాహం ఈనెల 24న జరగనుంది. వివాహ సామాగ్రి కొరకు ఆయన కుటుంబ సభ్యులు నర్సంపేటకు ట్రాక్టర్‌లో వెళ్తుండగా, అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ముగ్గరు మృతిచెందగా.. ఇద్దరు నర్సంపేట ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. మృతుల్లో గుగులోతు స్వామి (48), గుగులోతు సీత (45), జాటోతు గోవిందు (65), జాటోతు బిచ్చమ్మ (60), గుగులోతు శాంతమ్మ (40) ఉన్నారు. మరో నలుగురి గాయాలు కావడంతో వారికి చికిత్స అందిస్తున్నారు. నర్సంపేట ఏసీపీ సంపత్‌రావుతో పాటు పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు.

## గుజరాత్ కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్

(మొదటి పేజీ తరువాయి) పార్టీపై హార్దిక్ విమర్శలు చేస్తున్నారు. పార్టీలో తనకు సరైన ప్రాధాన్యత లేదని, పార్టీలో అంతర్గత పోరు సైతం తారా స్థాయిలో ఉన్నాయంటూ హార్దిక్ పలుమార్లు చెప్పుకొచ్చారు. అయితే ఒకానొక సమయంలో ఈ కుమ్ములాటలను పార్టీ చక్కదిద్దుతున్నట్లు వార్తలు వచ్చినప్పటికీ వాస్తవంలో అలాంటిదేమీ జరగలేదని హార్దిక్ రాజీనామా చెబుతోందని విశ్లేషకులు అంటున్నారు. మొత్తంగా అంతర్గత పోరుతో హార్దిక్ పటేల్ హస్తం పార్టీకి గుడ్ బై చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీకి ట్విట్టర్ ద్వారా పోస్ట్ చేసినట్లు తెలిపారు. క్లిష్ట సమయాల్లో దేశంలో అవసరమైనప్పుడు మా నాయకుడు విదేశాలలో ఉన్నారని లేఖలో పేర్కొన్నారు. గుజరాత్ ప్రజలకు మెరుగైన పాలన అందించాలనే ఉద్దేశం కాంగ్రెస్ నాయకత్వంకు లేదని..ఆ పార్టీ దగ్గర సరైన రోడ్ మ్యాప్ కూడా లేదన్నారు. సరైన ప్రణాళికలు లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ పలు రాష్ట్రాల్లో ఓడిపోయిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం వంటి సాహసోపేతమైన నిర్ణయాన్ని నా సహచరులు, గుజరాత్ ప్రజలు స్వాగతిస్తారని నేను నమ్ముతున్నానన్నారు.దీన్ని ప్రజలు స్వాగతిస్తారని తాను కచ్చితంగా నమ్ముతున్నానని తెలిపారు. తాను భవిష్యత్తులో గుజరాత్ కోసం సానుకూలంగా పని చేయగలనని నమ్ముతున్నానంటూ ట్విట్టర్ లో రాసుకొచ్చారు. పాటిదార్ ఉద్యమ నేత హార్దిక్ పటేల్ 2019 లోక్ సభ ఎన్నికల ముందు కాంగ్రెస్ లో జాయిన్ అయ్యారు. గుజరాత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించబడ్డారు. ఇటీవల రాహుల్ గాంధీ గుజరాత్ కు వచ్చినప్పుడు వీరిద్దరి మధ్య ఎలాంటి సమావేశం జరగలేదు. అయితే కొద్ది రోజులుగా గుజరాత్ కాంగ్రెస్ పార్టీలో విభేధాలు తారాస్థాయికి చేరాయని ఇటీవల వరుసగా విమర్శలు చేశారు. కాంగ్రెస్ నేతలు తనను పట్టించుకోవడం లేదని, పార్టీని వీడాలని వేధిస్తున్నారని అన్నారు. అనుకున్నట్టే హార్దిక్ పటేల్ కాంగ్రెస్ కు రాజీనామా చేశారు. మరికొన్ని నెలల్లో గుజరాత్ లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ముందే హార్దిక్ పార్టీని వీడటం కాంగ్రెస్‌లో కలకలం రేపుతోంది.

# సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి) నిర్ణయానికి రాజ్యాంగపరమైన మద్దతు లేదని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. 19 ఏళ్ల వయసులోనే రాజీవ్ గాంధీని హత్య కేసులో నిందితుడిగా జైలుకు వెళ్లిన పెరరివలన్ 31 ఏళ్లుగా శిక్ష అనుభవిస్తున్నాడు. 1991 జూన్ 11న చెన్నైలో పెరరివలన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. రాజీవ్‌గాంధీ హత్యకు వాడిన పేలుడు పరికరాలు అందించిన కేసులో అతడికి జైలు శిక్ష పడింది. అనంతరం 1999లో మరణశిక్ష విధించినప్పటికీ అది రద్దయ్యింది. చివరిగా 2014లో ఆ శిక్ష జీవితఖైదుగా విధిస్తున్నట్లు సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. 1991 మే 21న తమిళనాడులోని శ్రీపెరంబదూర్‌లో రాజీవ్‌గాంధీ హత్య జరిగింది. ఈ కేసులో మొత్తం ఏడుగురు నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. అందులో పెరరివలన్ ఒకడు. కాగా, పెరరివలన్ విడుదలతో మరో ఆరుగురు నిందితుల విడుదలకు మార్గం సుగమం అయిందని అంటున్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో యావజ్జీవ ఖైదీలలో ఒకరైన ఏజీ పెరారివాలన్‌ను జైలు నుంచి విడుదల చేయాలంటూ సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలైన సంగతి తెలిసిందే. విచారణ జరిపిన సుప్రీం కోర్టు పెరారివాలన్‌ను విడుదల చేయాలంటూ బుధవారం ఆదేశాలు జారీ చేసింది. కాగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని మే 21, 1991న తమిళనాడులోని శ్రీపెరంబుదూర్‌లో ఎన్నికల ర్యాలీలో ధను అనే మహిళ ఆత్మాహుతి దాడి చేసి హత్య చేసింది. ఈ హత్య కేసులో పెరరివళన్‌తో పాటు దోషులుగా తేలిన మురుగన్, అతని భార్య నలిని, సుతేంతిరా రాజా అలియాస్ సంతన్, రాబర్ట్ పయాస్, జయకుమార్, రవిచంద్రన్‌లకు కోర్టు జీవిత ఖైదు విధించింది. అయితే ఈ ఏడుగురిని విడుదల చేయాలనే గతంలో తమిళనాడు మంత్రివర్గం అసెంబ్లీలో తీర్మానం చేసింది. ఇటీవల పెరారివాలన్‌ను విడుదల చేయాలంటూ సుప్రీంకోర్టులో పిటీషన్ వేశారు. ఈ కేసుని విచారించిన ధర్మాసనం రాజీవ్ గాంధీ హత్య కేసులో పెరారివాలన్‌ను నిర్దోషిగా ప్రకటించింది.

# రోడ్డు ప్రమాదంలో వనజీవి రామయ్యకు ప్రమాదం



(మొదటి పేజీ తరువాయి) పోసేందుకు బైక్‌పై బయలుదేరారు. ఈ క్రమంలోనే రోడ్డు దాటుతుండగా.. మరో ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో కిందపడిన రామయ్య కాలుకు తీవ్ర గాయమైంది. సమాచారం అందుకున్న రామయ్య కుటుంబసభ్యులు వెంటనే.. ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆసుపత్రి సూపరిండెంట్ బి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం రామయ్య ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వనజీవి రామయ్యకు అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రి హరీశ్ రావు చెప్పారు. ఖమ్మం ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్న రామయ్య ఆరోగ్య పరిస్థితి గురించి హాస్పిటల్ ప్రధాన వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయనకు మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. రామయ్యకు అన్నివిధాలుగా అండగా ఉంటామని ఆయన కుటుంబ సభ్యులకు మంత్రి హరీశ్ హామీ ఇచ్చారు.ఖమ్మం జిల్లాలోని ప్లలెగూడెంలో మొక్కలకు నీళ్లు పోసేందుకు బైక్‌పై వెళ్తున్నారు. ఈ క్రమంలో రోడ్డు దాటుతుండగా మరో బైక్ వచ్చి ఆయనను ఢీకొట్టింది. దీంతో ఆయన కాలికి గాయాలయ్యాయి. స్థానికులు ఆయనను ఖమ్మం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వైద్యులు ఆయనకు ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. పద్మశ్రీ వనజీవి రామయ్య ఆరోగ్యంపై ఎంపీ సంతోష్ కుమార్ ఆరా తీశారు. ఖమ్మం ప్రభుత్వ దవాఖాన వైద్యులతో మాట్లాడిన ఆయన రామయ్య ఆరోగ్యం మెరుగయ్యేందుకు అవసరమైన వైద్య సహాయం అందించాలని కోరారు. వనజీవి రామయ్య ప్రమాదానికి గురవడం పట్ల మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విచారం వ్యక్తం చేశారు. రామయ్యకు మెరుగైన వైద్యచికిత్సలు అందించాలని వైద్యులను ఆదేశించారు. ఆరోగ్య పరిస్థితిపై ఫోన్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ÷రిళిడ్డు ప్రమాదంలో రామయ్య కుడికాలుకు తీవ్ర గాయాలయ్యాయని వైద్యులు పేర్కొన్నారు. ఆయన ఆరోగ్యానికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తనకు అందించాలని డాక్టర్లకు స్పష్టం చేశారు.

## సాగర్ ఉప్ప ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం



(మొదటి పేజీ తరువాయి) చేసుకున్నారు. క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించారు. శిథిలాల తొలగింపు కొనసాగుతోంది. శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని గుజరాత్ మంత్రి బ్రిజేష్ మెర్జా పేర్కొన్నారు. సాగర్ ఉప్పు ఫ్యాక్టరీ గోడ కూలిన ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ. 50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.




# చలన చిత్రం

## 27నుంచి ఆహాలో అశోక వనంలో అర్జున కళ్యాణం



టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ ప్రస్తుతం 'అశోక వనంలో అర్జున కళ్యాణం' సక్సెస్‌తో జోష్ మీదున్నాడు. తాజాగా ఈ చిత్రం డిజిటల్ విడుదలకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ సంస్థ 'ఆహా'లో మే27 నుంచి స్ట్రీమింగ్ కానుంది. విద్యాసాగర్ చింతా దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో విశ్వక్‌కు జోడీగా రుక్సార్ ధిల్లన్, రితికా నాయక్ కథానాయికలుగా నటించారు. బివిఎస్ఎన్ ప్రసాద్ సమర్పణలో ఎస్‌విసిసి బ్యానర్‌పై బాపినీడు, సుధీర్ ఈదర సంయుక్తంగా నిర్మించారు. 'ఫలక్‌నూమా దాస్', 'ఈ నగరానికి ఏమైంది', 'హిట్' వంటి సీరియస్ పాత్రల్లో నటించిన విశ్వక్ ఈ సారి పూర్తి భిన్నంగా వినోధాత్మక పాత్రలో నటించాడు. రొమాంటిక్ కామెడీ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం మే6 న విడుదలైన ఈ చిత్రం పాజిటీవ్ రివ్యూలను తెచ్చుకుని మంచి కలెక్షన్లను సాధిస్తుంది. నిజానికి ఈ చిత్రం విడుదలకు ముందు అంతగా బజ్ లేదు. కానీ విశ్వక్ జరిపిన ప్రాంక్ వీడియో నెగెటీవ్‌గా వైరల్ అవడంతో ఈ సినిమాకు ఒక రేంజ్‌లో పబ్లిసిటీ అయింది. ఇదిలా ఉంటే ప్రస్తుతం విశ్వక్ సేన్ 'ఓరి దేవుడో' సినిమా షూటింగ్ శర వేగంగా జరుగుతుంది. ఈ చిత్రం మలయళంలో సూపర్ హిట్టయిన 'ఓమై కడువలే' సినిమాకు రీమేక్‌గా తెరకెక్కుతుంది.

## అట్టహాసంగా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్

### తళుక్కుమన్న దీపికా పడుకొణె, తమన్నా



ఫ్రాన్స్‌లో కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ అట్టహాసంగా జరుగుతోంది. వివిధ దేశాల సెలబ్రిటీలు ఈ ఉత్సవాల్లో తళుక్కున మెరిశారు. మంగళవారం ప్రారంభమైన ఈ వేడుకల్లో మంత్రి అనురాగ్ ఠాకూర్ నేతృత్వంలో పులువురు ఇండియన్ సెలబ్రెటీస్ పాల్గొన్నారు. ఏఆర్ రెహమాన్, నవాజుద్దీన్, మాధవన్, తమన్నా, ఐశ్వర్య రాయ్ లు పాల్గొన్నారు. అంతకు ముందు జ్యూరీ మెంబర్ గా వేదికపై చీరకట్టులో మెరిసింది దీపికా పదుకొణె. ఇక రెడ్ కార్పెట్ పై ఊర్వశీ రౌతెల మెరుపులు పూయించింది. విక్రమ్ ట్రైలర్ విడుదల కోసం కేన్స్ ఫెస్టివల్ లో కమల్ హాసన్ పాల్గొన్నారు. అదేవిధంగా ఇందులో మాధవన్ నటించిన రాకెట్రి ద నంబి ఎఫెక్ట్ వరల్డ్ ప్రీమియర్ కానుంది. కాగా ఈ ఉత్సవాల్లో భారత్ కు గౌరవ సభ్యదేశం హోదా దక్కింది. ఈ నెల 28వరకు కేన్స్ ఫిలిం ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దీపికా పదుకొనె కంటే ముందు నందితా దాస్, విద్యాబాలన్, షర్మిల ఠాగోర్,ఐశ్వర్య రాయ్ ఈ గౌరవాన్ని పొందారు.



## 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రంతో జాతీయ స్థాయిలో ఎన్టీఆర్‌కు క్రేజ్

'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రంతో జాతీయ స్థాయిలో క్రేజ్ తెచ్చుకున్నాడు ఎన్టీఆర్. ఇటీవల ఓ మీడియా సంస్థ ఏప్రిల్ నెలకు సంబంధించి విడుదల చేసిన మోస్ట్ పాపులర్ స్టార్స్ ఆఫ్ తెలుగు జాబితాలో ఎన్టీఆర్ టాప్ ప్లేస్‌లో నిలిచాడు. 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రంలో కొమురం భీమ్‌గా తన నటనే తారక్‌ని టాప్ ప్లేస్‌లో నిలబెట్టిందనడంలో సందేహం లేదు. మరోవైపు ఎన్టీఆర్ ఫ్యాన్స్ కూడా తన ఇమేజ్‌ని మరింత పెంచే పనులు చేస్తున్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటున్నారు. ఆకలితో బాధపడే వారి కోసం 'డొనేట్ ఎ మీల్' అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఐదు రాష్ట్రాల్లోని 133 లొకేషన్స్‌లో ఆరు వందల రోజుల పాటు అన్నదానం చేసి ఓ రికార్డు నెలకొల్పారు. 'టీమ్ తారక్ ట్రస్ట్' సభ్యులు చేస్తున్న ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. ఇవన్నీ ఒకెత్తయితే.. ఎన్టీఆర్ చేస్తున్న సినిమాలు మరొకెత్తు. 'ఆర్‌ఆర్‌ఆర్'తో ప్యాన్ ఇండియా రేంజ్‌లో పాపులర్ కావడంతో ఇప్పుడు అందరి చూపు తన నెక్స్ట్ మూవీస్ పైనే ఉంది. కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ నటించబోయే చిత్రం రెగ్యులర్ షూటింగ్ జూన్ నుంచి ప్రారంభం కానుంది. ఈ నెల 20న తారక్ బర్త్ డే కావడంతో ఈ మూవీకి సంబంధించిన అప్‌డేట్ ఇస్తారని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు అభిమానులు. ఆమధ్య 'ఆచార్య' ప్రమోషన్స్‌లో కొరటాల శివ కూడా ఇదే చెప్పారు. అలాగే ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లోనూ ఎన్టీఆర్ నటించనున్నాడు. ఇందుకు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్‌మెంట్ కూడా బర్త్ డేకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇందులోని కీలక పాత్ర కోసం కమల్ హాసన్‌ను ఒప్పించే ప్రయత్నాలు జరుగుతున్నట్టు టాక్. ఆయన ఒప్పుకుంటే సినిమా స్థాయి మరింత పెరుగుతుంది. ఈ ఇయర్ ఎండింగ్‌లో ఇది పట్టాలెక్కనుంది.

## నయనా చిత్రం నేరుగా ఓటిటిలోకి విడుదల




హీరోయిన్ సెంట్రిక్ సినిమాలకు కేరాఫ్ అడ్రెస్ నయనతార. ఇప్పడున్న హీరోయిన్లలో నయనతార చేసినన్ని ఫీమేల్ సెంట్రిక్ సినిమాలను మరెవరు చేయలేరు. 'కర్తవ్యం', 'మయూరి', 'కోకోకోకిల' వంటి సినిమాలతో హీరో సెంట్రిక్ సినిమలకు ధీటుగా కలెక్షన్లను రాబట్టింది. ప్రస్తుతం ఈమె నటిస్తున్న మరో మహిళా ప్రధాన చిత్రం 'క్ష2'. గత కొంత కాలంగా ఈ చిత్రంపై ఎలాంటి అప్‌డేట్స్ రాకపోవడంతో అసలు ఈ చిత్రం విడుదలవుతుందా అనే సందేహం ప్రేక్షకులలో కలిగింది. అయితే లేటెస్ట్‌గా చిత్రబృందం ప్రేక్షకులకు సర్‌ప్రైజ్ ఇచ్చింది. తాజాగా ఈ చిత్ర టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే నయనతార, ఇతర ప్రయాణికులు కలిసి కొచ్చిన్‌కు వెళ్తున్న బస్సు లోయలో పడిపోతుంది. అందులో ఉన్న ప్రయాణికులు తమ ప్రాణాలు కాపాడుకోవడం కోసం ఏం చేశారనే నేపథ్యంలో ఈ చిత్రం తెరకెక్కినట్లు టీజర్ చూస్తే తెలుస్తుంది. ఈ చిత్రం థియేట్రికల్ రిలీజ్‌ను స్కిప్ చేసి నేరుగా ఓటీటీ బాట పట్టనుంది. ప్రముఖ దిగ్గజ ఓటీటీ సంస్థ డిస్నీ-హాట్‌స్టార్ లో ఈ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ఇటీవలే నయనతార నటించి నిర్మించిన కతువాకుల రెండు కాదల్ బాక్సాఫీస్ దగ్గర మంచి విజయాన్ని సాధించింది. ప్రస్తుతం ఈమె తెలుగులో గాడ్ ఫాదర్ సినిమాలో నటిస్తుంది.

## నటిగా మెప్పిస్తే అదే పదివేలు: నివేదా థామస్



నటన ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకుంటూ సినీరంగలో దూసుకుపోతున్న నటి నివేదా పేతురాజ్. విష్ణు హీరోగా నటించిన 'మెంటల్ మదిలో' చిత్రంతో నివేథా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. 'చిత్ర లహరి', 'బ్రోచేవారెవరురా', 'రెడ్' వంటి సినిమాలతో టాలీవుడ్‌లో మంచి క్రేజ్ ఏర్పరచుకుంది. నివేదా మొదటి నుంచే నటన ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకుంటూ వస్తుంది. ఇటీవలే 'బ్లడ్ మేరి' వంటి వినూత్న కథతో ఓటీటీలోకి కూడా అడుగుపెట్టింది. చేసింది తక్కువ సినిమాలే అయినా తన అందం, అభినయం ప్రేక్షకులలో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ క్రమంలో స్టార్ హీరోయిన్ అనే ట్యాగ్‌పై స్పందిస్తూ పలు ఆసక్తికర వాఖ్యలు చేసింది. నివేథా తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'హీరోయిన్ కన్నా నటిగా అనిపించుకోవడం గర్వంగా ఉంటుందని తెలిపింది. హీరోయిన్‌గా సినిమాలు చేయకపోతే కెరీర్ ఉండదేమో అని చాలా మంది భయపడుతుంటారు. నాకు ఆ భయం లేదు. నేనెలాంటి బౌండరీస్ పెట్టుకోలేదు. నటనకు ఇంపార్టెన్స్ ఉంటే ఎలాంటి రోల్స్ అయినా చేయడానికి సిద్ధంగా ఉన్నానని వెళ్లడించింది. ఇక సినిమా ఆఫర్లు రాకపోతే ఏదైనా ఉద్యోగం చేసుకుంటా' అని తెలిపింది. నివేథా ప్రస్తుతం రానా 'విరాటపర్వం'లో కీలకపాత్రలో నటించింది. దీనితో పాటుగా తమిళ్‌లో రెండు సినిమాలకు సైన్ చేసినట్లు సమాచారం.

## మాస్ కథలతో ముందుకు వస్తున్న రామ్



మాస్ జనానికి దగ్గరైన చాలా మంది యంగ్ హీరోల్లో రామ్ పోతినేని ముందు వరుసలో ఉంటాడు. మంచి పెర్సనాలిటీ, చక్కటి డిక్షన్, అంతకు మించిన పెర్ఫార్మెన్స్‌తో టాలీవుడ్‌లో స్టార్ హీరోగా పాతుకుపోయే ప్రయత్నం చేస్తున్నాడు రామ్. ప్రస్తుతం ఈ హీరో సినిమాల లైనప్ చూస్తే.. అతడు మాస్ ఇమేజ్ కోసం ఎంతలా తాపత్రయపడుతన్నాడో అర్ధమవుతుంది. కెరీర్ బిగినింగ్ నుంచి లవ్ అండ్ ఫ్యామిలీ మూవీస్‌లో ఎక్కువగా నటించిన రామ్.. మధ్యమధ్యలో యాక్షన్ హీరోగా ఎలివేట్ అయ్యే ప్రయత్నం చేశాడు. అయితే వాటిలో కొన్ని చిత్రాలు మాత్రమే బాక్సాఫీస్ వద్ద మ్యాజిక్ చేశాయి. యితే పూరీ జగన్నాథ్ 'ఇస్మార్ట్ శంకర్' చిత్రంతో పూర్తిగా మాస్ అవతార్‌లో చెలరేగి తన కెరీర్ లోనే బిగెస్ట్ బ్లాక్ బస్టర్ కొట్టాడు రామ్ ఆ సినిమా రామ్‌కు అభిమానుల్లో మంచి మాస్ ఇమేజ్ తెచ్చిపెట్టింది. ఆ తర్వాత 'రెడ్' అనే మూవీలోనూ మాసీ పెర్ఫార్మెన్స్ ఇచ్చాడు. కానీ సినిమా ఆశించిన రీతిలో అలరించలేకపోయింది. అయినప్పటికీ మాస్ ఇమేజ్ కోసం ప్రయత్నం మానలేదు. ప్రస్తుతం రామ్ నటిస్తున్న సినిమాలు చూస్తే ఆ విషయం క్లియర్ గా అర్ధమవుతుంది. తాజాగా లింగుసామి దర్శకత్వంలో 'ది వారియర్' అనే సినిమాతో తొలిసారిగా పోలీస్ ఆఫీసర్‌గా మెప్పించబోతున్నాడు. ఇటీవల విడుదలైన ఈ సినిమా టీజర్ లో రామ్ స్టైలిష్ అండ్ మాసీ యాక్టింగ్ అభిమానుల్ని భలేగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమాతో రామ్ పెద్ద హిట్టే కొట్టబోతున్నాడని ఇండస్ట్రీలో చెప్పుకుంటున్నారు. ఇక దీని తర్వాత రామ్ పోతినేని .. మాస్ చిత్రాలకు కేరాఫ్ అడ్రెస్ అయిన బోయపాటి శ్రీను దర్శకత్వంలో నటించబోతున్నాడు. రామ్ బాడీ లాంగ్వేజ్ కు తగ్గట్టుగా ఒక అదిరిపోయే మాస్ స్జబెక్ట్‌తో బోయపాటి రెడీ అవుతున్నాడు. అతి త్వరలో సినిమా సెట్స్ పైకి వెళ్ళబోతోంది. ఈ రెండు చిత్రాల తర్వాత రామ్ పోతినేని వరుసగా మాస్ చిత్రాలే చేయడానికి నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది.

## సర్కారు వారి పాట నుంచి తాజాగా ప్రోమో విడుదల

దాదాపు రెండున్నరేళ్ళ తర్వాత మహేష్ 'సర్కారు వారి పాట' సినిమాతో ప్రేక్షకులను పలకరించాడు. అభిమానులకు ఈ చిత్రం జోష్‌ను నింపింది. ఈ చిత్రంలో మహేష్‌బాబు క్యారెక్టరైజేషన్, ఎనర్జీ గత చిత్రాలకు భిన్నంగా ఉంది. భారీ అంచనాలతో మే 12న విడుదలైన ఈ చిత్రం మిక్స్డ్ రివ్యూలను తెచ్చుకుంది. కానీ కలెక్షన్లలో మాత్రం జోరు చూపిస్తుంది.

మహేష్ కెరీర్‌లోనే హైయెస్ట్ ఓపెనింగ్స్ సాధించిన చిత్రంగా సర్కారు వారి పాట నిలిచింది. ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత మళ్ళీ ఈ చిత్రానికి ఫ్యామిలీ ఆడియెన్స్ థియేటర్లకు పరుగులు తీస్తున్నారు.




లేటెస్ట్‌గానే ఈ చిత్రం అమెరికాలో 2మిలియన్ గ్రాస్‌ను క్రాస్ చేసింది. ఇటీవలే ఈ చిత్రం 100కోట్ల క్లబ్‌లో కూడా అడుగుపెట్టింది. ఈ క్రమంలో మేకర్స్ ప్రోమోను విడుదల చేశారు. ఈ ప్రోమోలో మహేష్‌బాబు, వెన్నెల కిషోర్ మధ్య సాగే కామెడీ సీన్‌ను విడుదల చేశారు. లేటెస్ట్‌గా విడుదలైన ఈ ప్రోమో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. డు

రోజుల్లోనే ఈ చిత్రం బ్రేక్ ఈవెన్‌ను సాధించి లాభాల్లోకి వస్తుందని ట్రేడ్ నిపుణులు చెబుతున్నారు. కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో సముద్రఖని ప్రతినాయకుడి పాత్రలో నటించాడు. 14రీల్స్ ఎంట్టంలనమెంట్స్, మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లతో కలిసి మహేష్ స్వీయ నిర్మాణంలో ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com